క్లుప్తంగా

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ



గ్రామంలో విగ్రహం ఏర్పాటు చేసిన గాంధీ కుటుంబ సభ్యులు

కె.గంగవరం: మండలంలోని పాణంగపల్లిలో మంగళవారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన వైట్ల గాంధీ జ్ఞాపకార్థం వారి కుమారులు వైట్ల మురళీగోపాలకృష్ణ కుటుంబ సభ్యులు గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి విగ్రహం వద్ద వేదపండితుల బ్రహ్మత్వంలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం గ్రామంలో నిర్వహించిన అన్నదానంలో గ్రామస్తులతో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారిని దర్శించుకున్నారు.

వేంకటేశ్వరుని ఆలయంలో అన్నదానం

కపిలేశ్వరపురం: అంగరలోని వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం చేశారు. స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 10 వేల మందికి అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఆలయ అర్చకుల బృందం స్వామి వారికి విశేష పూజలు చేశారు. అంగర, పడమర ఖండ్రిక, టేకి, కపిలేశ్వరపురం, వెదురుమూడి తదితర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

ఏడిదలో విద్యుత్ వెలుగులు

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట మండలం ఏడిదలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. దీర్ఘకాలికంగా ఉన్న ఈ సమస్య ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కృషితో సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం చొరవతో పరిష్కారమైంది. సమస్య పరిష్కారానికి 60 విద్యుత్ స్తంభాలు మంజూరయ్యాయి. వాటి నిర్మాణ పనులను మంగళవారం సర్పంచ్ ఆశీర్వాదం, ఎంపీటీసీ సభ్యులు పట్నాల నాగబాబు, తాతపూడి ఉషారాజేష్, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పలివెల సుధాకర్, ఏఎంసీ డైరెక్టర్ ముగ్గల పార్థసారథి, నాయకులు బేత వెంకటేశ్వరావు, వాసిరెడ్డి అర్జున్, ఎడ్ల వెంకట్రావు పరిశీలించారు.

ఘనంగా బాబా ఆలయ వార్షికోత్సవం



జెడ్.మేడపాడులో నాగబాబు, పద్మావతి దంపతులను సత్కరిస్తున్న ప్రముఖులు

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట మండలం జెడ్ మేడపాడులోని షిరిడి సాయిబాబా ఆలయ 25వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. భీష్మ ఏకాదశి సందర్భంగా ఆలయంలో కోటి తులసి తదితర పూజలు చేశారు. నిర్వాహకులు నందురి నాగబాబు, పద్మావతి దంపతులను ఆలయ కమిటీ సభ్యులు, ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, వైఎస్సార్ సీపీ యువనేత తోట పృథ్వీరాజ్, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంట్‌కు మరమ్మతులు

కపిలేశ్వరపురం: కేదారిలంక గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ఆర్వోప్లాంట్‌కు మంగళవారం మరమ్మతులు చేయించారు. కొంత కాలంగా ప్లాంట్ నీటిని శుద్ధి చేసే సామర్థ్యం తగ్గినట్టు గుర్తించారు. దీంతో పంచాయతీ నిధులు సుమారు రూ.25వేలతో మరమ్మతు పనులు చేపట్టారు. పూర్తి స్థాయిలో నీటిని శుద్ధి చేసే సామర్థ్యాన్ని పునరుద్ధరించారు. పనులను సర్పంచ్ వీధి వెంకటరెడ్డి, కార్యదర్శి సీహెచ్ నరసింహారావు పరిశీలించారు.

స్కూల్ కాంప్లెక్స్‌ను సందర్శించిన డీవైఈవో

రాయవరం: పసలపూడిలో నిర్వహించిన ప్రాథమిక పాఠశాల స్కూల్ కాంప్లెక్స్‌ను రామచంద్రపురం డీవైఈవో శ్రీపాద నరసింహఫణి మంగళవారం సందర్శించారు. స్కూల్ కాంప్లెక్స్‌లు జ్ఞాన సముపార్జనకు నిలయాలుగా ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలల్లో బెస్ట్ ప్రాక్టీసెస్, ఇన్నోవేటివ్ టీచింగ్ మెథడ్స్‌పై అర్థవంతమైన చర్చ పాఠశాలల్లో జరగాలని ఆయన సూచించారు. స్కూల్ కాంప్లెక్స్‌లు జరుగుతున్న తీరును పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంఈవో-2 వై.సూర్యనారాయణ పాల్గొన్నారు.

నేడు పట్టణంలో గడప గడపకూ..

రామచంద్రపురం: పట్టణంలోని 16వ వార్డు చప్పిడి వారి సావరంలో గడప గడపకు మన ప్రభుత్వం జరుగుతుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ పార్టీ కార్యాలయ ప్రతినిధి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త పిల్లి సూర్యప్రకాష్ పాల్గొనే ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కన్నులపండువగా కల్యాణోత్సవం

- కల్యాణమూర్తులుగా మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి
- ఒకే వేదికపై ముగ్గురు దేవుళ్లకు కల్యాణం
- వైభవంగా గ్రామోత్సవం
- ఆలయంలో విశేషపూజలు



కల్యాణ మహోత్సవంలో భాగంగా ద్రాక్షారామలో స్వామివార్ల నగరోత్సవం

రామచంద్రపురం రూరల్: పంచారామ క్షేత్రాల్లో ఒకటిగా వెలుగొందుతున్న ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామివారి కల్యాణోత్సవం మంగళవారం ఆరుద్ర నక్షత్రయుక్త తులాలగ్నంలో కనులపండువగా జరిపించారు. కల్యాణాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5.45 గంటలకు మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి, చండికాదేవి సమేత సూర్యేశ్వరుడు, లక్ష్మీదేవి సమేత నారాయణస్వామివార్లను కల్యాణ మూర్తులను గావించి పెండ్లి కుమార మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో కల్యాణమూర్తులకు ఎదుర్కోలు సన్నాహాన్ని అర్చకులు, ఆలయ ఈఓ పితాని తారకేశ్వరరావు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ముత్తైదువలు ఆలయంలో కుంకుమ, పసుపు కొమ్ములను కొట్టి అమ్మ, స్వామి వార్ల కల్యాణోత్సవాన్ని ప్రారంభించారు. ఉదయం 8 గంటలకు ప్రముఖ పారిశ్రామికవేత్త, దాత సత్తి సుబ్బారెడ్డి, కుమారులు సూర్యనారాయణరెడ్డి, సత్తిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో లక్ష రుద్రాక్ష పూజ నిర్వహించారు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి కాలార్చన, రాజభోగ నివేదన నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు భక్తులతో విశేషపూజలు నిర్వహించారు. సాయంత్రం 3.05 గంటలకు దేవస్థానం బ్రహ్మ దేవులపల్లి ఫణిరామకష్ణ, దేవస్థానం వైదిక బృందంతో అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమాలను పూర్తి చేశారు. స్వామివార్లను నంది వాహనంపై సాయంత్రం 5 గంటలకు గ్రామోత్సవం నిర్వహించారు. బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార పౌర సంబధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకష్ణ, వరలక్ష్మి దంపతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా బ్యాండు మేళాలు, బాణసంచాతో కడు రమ్యంగా స్వామివారి గ్రామోత్సవం జరిగింది. కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం వరకు భక్తులు విశేష అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించుకున్నారు. రాత్రి శుభ ముహూర్తం 10.25 గంటలకు ముగ్గురు దేవుళ్లకు కనులపండుగగా వేద మంత్రోచ్ఛారణల నడుమ కల్యాణం తంతు నిర్వహించారు.

భీమేశ్వరస్వామివారి కల్యాణానికి 504 కేజీల లడ్డూ బహూకరణ

దక్షిణ కాశీ ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబా సమేత భీమేశ్వరస్వామివారి కల్యాణానికి ద్రాక్షారామకు చెందిన లక్ష్మీ ప్రసన్న స్వీట్స్ అధినేత కంచర్ల చక్రధరరావు(చక్రి) 504 కేజీల మిఠాయి లడ్డూ తయారు చేసి అందజేశారు. క్షేత్ర పాలకులైన లక్ష్మీ సమేత నారాయణస్వామి, ఛండికా సమేత సూరేశ్వ



ప్రసాద్, లక్ష్మీరాజ్యం దంపతులు సిద్ధం చేసిన కల్యాణం బొండాలు

రస్వామివార్లకు చెరో11 కేజీల లడ్డూలను అందజేశారు. 18 ఏళ్ల క్రితం 3 కేజీల లడ్డూతో ప్రారంభించి ఏటా పెంచుకుంటూ ప్రస్తుతం 504 కేజీల లడ్డూను అందజేశారు. ప్రధాన లడ్డూతో పాటు ఏటా లక్ష్మీ సమేత నారాయణస్వామి, ఛండికా సమేత సూరే



మాణిక్యాంబా సమేత భీమేశ్వరస్వామికి లక్ష రుద్రాక్షల పూజ

శ్వరస్వామివార్లకు చెరొక 11 కేజీల లడ్డూలను అందజేయడం ఆనవాయితీగా పెట్టుకున్నారు.

12 ఏళ్లుగా కల్యాణం కొబ్బరి బొండాల సమర్పణ

ద్రాక్షారామకు చెందిన ప్రగళ్లపాటి మల్లికార్జున ప్రసాద్, లక్ష్మీరాజ్యం దంపతులు గత 12 సంవత్సరాలుగా మాణిక్యాంబా సమేత భీమేశ్వర స్వామివారి కల్యాణానికి కల్యాణం కొబ్బరి బొండాలు సర్వాంగ సుందరంగా అలంకరించి అందజేస్తున్నారు. ఏటా వినూత్నంగా అలంకరించి అందజేయడం ఆ భార్యాభర్తలు ఆనవాయితీగా పెట్టుకున్నారు.

అభివృద్ధి, సంక్షేమమే సీఎం లక్ష్యం

కె.గంగవరం: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. మండలంలోని అద్దంపల్లి శివారు వడ్రపూడిలో మంగళవారం నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను ఆదుకోవడానికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. పథకాలతో పాటు గ్రామాల్లో నూతనంగా సచివాయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల నిర్మాణం చేపట్టారన్నారు. రైతుల వద్దకే వ్యవసాయ సేవలు అందించడానికి విప్లవాత్మక నిర్ణయం తీసుకుని ఆర్బీకేలను ప్రవేశపెట్టారన్నారు. రైతులకు ఈ కేంద్రాల ద్వారా అన్ని సేవలు అందించడంతో పాటు వ్యవసాయంలో సూచనలు, సలహాలు ఇస్తున్నారన్నారు. నేటి నుంచి గ్రామంలో నూతనంగా నిర్మించి రైతు భరోసా కేంద్రం



రిబ్బన్ కట్‌చేసి ఆర్బీకేను ప్రారంభిస్తున్న ఎంపీ బోస్ తదితరులు

ప్రజలకు అందుబాటులో ఉంటుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీపీ పంపన నాగమణి, జెడ్పీటీసీ ఓబులనేని శ్రీవరలక్ష్మి, వైస్ ఎంపీపీ దూడల నాగేశ్వరరావు, సర్పంచ్ చింతపల్లి లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ పందు గోవిందరాజు, నాయకులు చింతపల్లి వాసు, చింతపల్లి సతీష్ పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యసేవలు



కేశవరంలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ రమ్య

కపిలేశ్వరపురం (మండపేట): పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రస్తుత ప్రభుత్వ హయాంలో మెరుగైన వైద్య సేవలు లభిస్తున్నాయని మండపేట మండలం కేశవరంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరాన్ని సందర్శించిన స్థానిక ప్రజాప్రతినిధులన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన శిబిరంలో కేశవరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రమ్య ఆధ్వర్యంలో 325 మందికి వైద్య సేవలందించారు. మందులను అందజేశారు. పీహెచ్ఎన్ కేవీ లక్ష్మి, హెచ్ఎస్ ఎం.ప్రసాద్ తదితర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బందనపూడిలో రోగులకు మెడికల్ కిట్ అందజేస్తున్న సర్పంచ్, వైద్యులు

పేదల వైద్యానికి సీఎం పెద్దపీట

కాజులూరు: రాష్ట్రంలో పేదల వైద్యానికి సీఎం జగన్ మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని బందనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి అన్నారు. మంగళవారం గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. శిబిరంలో 392 మంది రోగులను పరీక్షించారు. 10 మందికి మెరుగైన వైద్యం అవసరం కాగా వారిని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో గొల్లపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్.సౌజన్య, ఎంపీటీసీ సలాది లక్ష్మణరావు, వైద్య సిబ్బంది నరాల రాజారావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వానికి అండగా నిలవండి

- కో ఆర్డినేటర్ సూర్యప్రకాష్
- పట్టణంలో గడప గడపకూ..

రామచంద్రపురం: ప్రతి పేద వారి భవిష్యత్తుకు అండగా నిలిచి ఇచ్చిన మాటను నెరవేర్చి మంచి చేసిన ప్రభుత్వానికి అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ అన్నారు. పట్టణం 14వ వార్డు రైస్‌పేటలో 'గడపగడపకు మన ప్రభుత్వం'లో భాగంగా సూర్యప్రకాష్ పర్యటించారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కారమయ్యే విధంగా అధికారులతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ మాట ఇచ్చి నేరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. ఇంత మంచి చేసిన ప్రభుత్వానికి మద్దతుగా, వారి మంచి భవిష్యత్తుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అండగా నిలవాలని కోరారు. దేశంలో ఏ ప్రభుత్వమూ చేయలేని విధంగా మన ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తూ సంక్షేమ పథకాలను అమలు చేసిందని సూర్యప్రకాష్ అన్నారు. ప్రతి ఇంటికి నవరత్న పథకాలు అందాయని దీంతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ పథకాలు అన్ని అమలు కావాలంటే



పట్టణంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సూర్యప్రకాష్ తదితరులు

తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మంచి జరిగితేనే తనకు ఓటు వేయాలని ధైర్యంగా చెబుతున్న నేత జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట వార్డు కౌన్సిలర్ బాసిన నాగమణి, పట్టణ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, వైస్ చైర్మన్ కొలమూరి శివాజీ, మునిసిపల్ కమిషనర్ బి.శ్రీనివాసులు, పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, కౌన్సిలర్లు కేతా శ్రీను, వాడ్రేవు సాయిప్రసాద్, నల్లా అంజమ్మ, ఎం.సీతారామలక్ష్మి, వార్డు నాయకులు బాసిన కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ ఆలోచనే సమాజ ప్రగతికి సోపానం

శాస్త్రవేత్త డాక్టర్ భగవాన్ నారాయణ

కపిలేశ్వరపురం (మండపేట): సమాజ ప్రగతికి శాస్త్రీయ ఆలోచనే సోపానమని నేషనల్ ఫిజికల్ లేబరేటరీ మాజీ శాస్త్రవేత్త డాక్టర్ భగవాన్ నారాయణ అన్నారు. మండపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన 'ఆరోగ్య విభాగంలో రామన్ అఫెక్ట్ ప్రయోజనం' సదస్సులో నారాయణ మాట్లాడారు. మండపేట పరిసర ప్రాంతాల కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ సైన్స్ ఎవరి చేతుల్లోనూ ఒంటరిగా ఉండేది కాదని, మానవ సమాజ ఉమ్మడి సొత్తు అన్నారు. సైన్స్ ద్వారా ఆవిష్కరించిన సరకులను వాడుకోవడానికే పరిమితం కాకుండా వాటి తయారీలో శాస్త్రీయత అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీకేవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక శాస్త్రీయ పరిణామాలను అర్థం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. సైన్స్ విభాగంలో నిర్వహించిన పలు ప్రతిభా పోటీల్లోని విజేతలైన సాయితేజ, సాయి, పి.సాయిలక్ష్మి, వి.వీరవేణి, టి.నాగమల్లేశ్వరిలకు ప్రముఖులు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పోటీల న్యాయ నిర్ణేత ఎస్ఎస్‌వీ కిరణ్ కుమార్, కళాశాల భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె.శ్రీనివాసరావు, అధ్యాపకులు శ్రీకాంత్, సీహెచ్ అభినయ్, బాబురావు, రామకృష్ణ పాల్గొన్నారు.



మండపేటలో విద్యార్థులతో మాట్లాడుతున్న భగవాన్ నారాయణ

సిద్ధం సభలతో ప్రతిపక్షాల నోళ్లు మూతపడ్డాయి



గోవిందరాజు

కె.గంగవరం: రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సిద్ధం సభలతో ప్రతిపక్షాల నోళ్లు మూతపడ్డాయని ద్రాక్షారామ మార్కెట్ కమిటీ చైర్మన్ పందు గోవిందరాజు అన్నారు. మండలకేంద్రం కె.గంగవరంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఒక్క పిలుపుతో లక్షల సంఖ్యలో సిద్ధం సభలకు తరలి వెళ్లారన్నారు. రాష్ట్రంలో ఇంతకు ముందు ఎప్పుడు ఇంత మంది ప్రజలతో సభలు జరగలేదని ఇదే మొదటిసారన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నేతల వాదన అర్థం లేదని వితండవాదనలు మానేసి తమ పని తాము చూసుకుంటే మంచిదన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో ఇప్పటికి ఎప్పటికీ కూడా వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి మాత్రమే విజయం సాధిస్తారన్నారు. రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ తనయుడు సూర్యప్రకాష్ విజయానికి ఇప్పటి నుంచి గ్రామాల్లో ప్రజలు ఎదురుచూస్తున్నారని ఎన్నికల అనంతరం ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

రైతులు జాగ్రత్తలు పాటించాలి

కాజులూరు: ఎరువులు, పురుగు మందుల వినియోగంపై రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని కాజులూరు మండల వ్యవసాధికారి వి.అశోక్ అన్నారు. మంగళవారం గొల్లపాలెంలో ఆయన రైతులతో మాట్లాడుతూ పంటలపై వినియోగించే ఎరువులు, పురుగుమందుల మోతాదుపై తగు సూచనలు చేశారు. పంటలపై అవసరాన్ని మించి ఎరువులు, పురుగుమందులు పిచికారీ చేయరాదన్నారు. ఎరువులు, గుళికలు వేసేటప్పుడు పొలంలో నీరు తక్కువగా ఉండేలా జాగ్రత్త పడాలన్నారు. ఎరువుల్లో గుళికలు కలిపి ఉపయోగించరాదన్నారు. రైతులు ఎక్కువగా వినియోగించే పలు రకాల ఎరువుల్లో ఏఏ మందు శాతం ఎంతెంత ఉంటుంది, నాణ్యత ప్రమాణాలను రైతులకు వివరించారు.

కపిలేశ్వరపురం మండలంలో 'ఆసరా' కార్యక్రమాలు

కపిలేశ్వరపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూపొందించిన వైఎస్సార్ ఆసరా పథకం లబ్ధి పంపిణీ కార్యక్రమాలను బుధవారం నుంచి 24 వరకూ నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ ఎం.రామకృష్ణారెడ్డి, ఏపీఎం దుర్గాప్రసాద్ తెలిపారు. నాలుగో విడత డ్వాక్రా రుణ మాఫీ సొమ్మును మహిళా సంఘాల ఖాతాకు ప్రభుత్వం జమ చేసింది. ఈ నేపథ్యంలో డ్వాక్రా మహిళలతో సమావేశాలను నిర్వహిస్తున్నారు. కాగా బుధవారం ఉదయం నేలటూరు, వల్లూరు, మధ్యాహ్న కాలేరు, అచ్యుతాపురం, నల్లూరు గ్రామాల్లో ఆసరా పథకం లబ్ధిని పంపిణీ చేస్తారన్నారు. 22 ఉదయం వెదురుమూడి, అంగర, పడమర ఖండ్రిక, మధ్యాహ్నం కపిలేశ్వరపురం, తాతపూడిలలోనూ, 23 ఉదయం వాకతిప్ప, నాగులచెరువు, కోరుమిల్లి, మధ్యాహ్నం మాచర, టేకి గ్రామాల్లోనూ, 24 ఉదయం అద్దంకివారిలంక మధ్యాహ్నం కేదారిలంక గ్రామాల్లోనూ ఆసరా పథకం లబ్ధిని పంపిణీ చేస్తారని ఎంపీడీఓ తెలిపారు.

వైభవంగా జనార్దనుడి రథయాత్ర



మండపేట రథోత్సవంలో పాల్గొన్న చైర్‌పర్సన్ దుర్గారాణి, పృథ్వీరాజ్

కపిలేశ్వరపురం (మండపేట): భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా మండపేటలో శ్రీదేవీ భూదేవీ సమేత జనార్దన స్వామి రథయాత్ర వైభవంగా సాగింది. పట్టణ వీధులు జనార్దనుడి నామస్మరణతో మార్మోగాయి. ప్రజాప్రతినిధులు నుంచి సామాన్య ప్రజలు వరకూ భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారి రథయాత్రలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ సదపతి జయబాబు ఆధ్వర్యంలోని కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, వైఎస్సార్ సీపీ యువనేత తోట పృథ్వీరాజ్‌లు స్వామిని దర్శించుకుని రథయాత్రలో పాల్గొన్నారు. పట్టణ వీధుల్లో స్వామి రథాన్ని లాగేందుకు యువకులు, భక్తులు ఉత్సాహం చూపారు. ఆలయ ఆర్థిక బృందం ఆధ్వర్యంలో స్వామిని విశేషంగా అలంకరించారు. పట్టణ ఎస్సై చిన్నారావు ఆధ్వర్యంలోని పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు గ్రంథి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు సాధనాల శివ భగవాన్, అమలదాసు రుద్రమూర్తి, ఆలయ ఈవో కామేశ్వరరావు, ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు టపా పుల్లేశ్వరరావు, చొదాడ లలితకుమారి, బలగం సూర్యావతి, సోమాని శ్రీనివాసరావు, నీలం రామలక్ష్మి, అద్దంకి రాము, ఖండవిల్లి గోపాలకృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

జాతీయ కుంగ్‌ఫూ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మామిడికుదురు: జాతీయ తైక్వాండో పోటీల్లో నగరం ప్రైవేట్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. రుద్రమదేవి మెగా కప్ పేరిట 4వ జాతీయ తైక్వాండో చాంపియన్ షిప్-2024 పోటీలు ఈ నెల 18న హైదరాబాద్‌లో జరిగాయి. ఈ పోటీల్లో బిక్కిన రేష్మ, దొండపాటి మెల్విన్ పాల్, ఇల్లూరి ప్రతీక్, శీలం కార్తిక్ వెంకటసాహి సత్తా చాటి మొదటి స్థానం సాధించారని స్కూల్ కరస్పాండెంట్ డీవీవీ సత్యనారాయణ మంగళవారం తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కరస్పాండెంట్ సత్యనారాయణ, కాలేజీ ప్రిన్సిపాల్ జక్కంపూడి శివప్రసాద్, స్కూల్ హెచ్ఎం గుబ్బల మౌనికాదేవి అభినందించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ ఎం.శ్రీనును అభినందించారు.

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులు వలంటీర్లు



తాపేశ్వరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు



రామచంద్రపురంలో వలంటీర్లకు సేవా పురస్కారాలు అందించిన కోఆర్డినేటర్ సూర్యప్రకాష్

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- వలంటీర్లకు అవార్డుల ప్రదానం

కపిలేశ్వరపురం (మండపేట): ప్రభుత్వానికీ, పేదలకూ మధ్య వారధిగా వలంటీర్ వ్యవస్థ విశేష సేవలందిస్తుందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. తాపేశ్వరంలో మంగళవారం మండపేట పట్టణం, మండపేట రూరల్ మండలంలోని 12 గ్రామాలకు చెందిన వలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ బి.రాము, ఈఓపీఆర్‌డీ ఐదం రాజు పర్యవేక్షణలో వలంటీర్లను ప్రజా ప్రతినిధులు సమక్షంలో ఘనంగా సత్కరించారు. తొలుత ఎమ్మెల్సీ తోట, మున్సిపల్ చైర్ పర్సన్ పత్తివాడ నూక దుర్గా రాణి, ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేశారు. వలంటీర్లు, ప్రజాప్రతినిధులు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. గ్రామాలు, వార్డుల వారీగా వలంటీర్లకు అవార్డుల పత్రాలను అందజేసి సత్కరించారు. ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేని వలంటీర్ వ్యవస్థ రాష్ట్రంలో సంక్షేమాన్ని అందజేయడంలో కీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రతి నెలా సామాన్య ప్రజలకు ఆసరగా నిలుస్తున్న ఘనత వలంటీర్లకే దక్కుతుందన్నారు. ఈ వ్యవస్థను తప్పుబడుతున్నవారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శిలు కర్రి పాపారాయుడు, దూలం వెంకన్నబాబు, వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ పరిశీలకులు వేగుళ్ళ పట్టాభిరామయ్య చౌదరి మాట్లాడుతూ ప్రజలకు ఎవరు ఏ విధమైన సేవలందించినా సమాజం గుర్తించుకుంటుందన్నారు. సేవకులకు సమాజంలో మంచి జరుగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, నాయకులు కురుపూడి రాంబాబు, పాలంకి కమల, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్లు, అధికారులు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వలంటీర్లు సేవా సైనికులు

రామచంద్రపురం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు పారదర్శకంగా లబ్ధిదారులకు అందించడంలో వలంటీర్లు సేవా సైనికులుగా పని చేశారని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వకర్త పిల్లి సూర్యప్రకాష్ అన్నారు. పట్టణంలోని లయన్స్ కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన ఎంపిక చేసిన వలంటీర్లకు పురస్కారాలను సూర్యప్రకాష్ అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సూర్యప్రకాష్ మాట్లాడుతూ లంచాలు, వివక్ష లేకుండా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, సేవలను ప్రజల గడపకు పక్కాగా అందిస్తున్న వలంటీర్లకు ఈ ప్రభుత్వం తరపున సెల్యూట్ చేస్తున్నామని సూర్యప్రకాష్ అన్నారు. ప్రజలకు సేవ చేస్తున్న యువ సైన్యమే మన వలంటీర్ల వ్యవస్థ. మన ప్రభుత్వంలో నిర్మించిన ఈ వ్యవస్థ ద్వారా వివక్షలకు తావు లేకుండా ప్రతి పేదవాడికి పథకాలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు అందడంలో వలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా నిలుస్తున్నారన్నారు. మీరు వలంటీర్లు కాదు సేవా హృదయాలని రాబోయే రోజుల్లో వలంటీర్లు భావిలీడర్లు అవుతారని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారని గుర్తుచేశారు.

వార్డు సచివాలయ వలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న సేవావజ్ర అవార్డులను ప్రదానం చేశారు. వైస్ చైర్మన్ కోలమూరి శివాజీ, కౌన్సిలర్‌లు వాడ్రేవుప్రసాద్, నల్లా అంజమ్మ, బాసిన నాగమణి, తోట అమ్మాజీ, ఎం.సీతారామలక్ష్మి, బొక్కా సత్యనారాయణ, కట్టా శ్రీరాములు, కో ఆప్షన్ సభ్యుడు మస్తాన్, పట్టణ పార్టీ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, పార్టీ నేతలు పాల్గొన్నారు.